
# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
శుక్రవారం 21 మార్చి 2025 పేజీలు 8


# తెలంగాణలో మూడ్రోజులు వడగండ్ల వానలు..
## ఆరెంజ్ అలెర్ట్ జారీ






**హైదరాబాద్ పెన్ పవర్:**గత కొద్ది రోజులుగా తీవ్రమైన ఎండలతో సతమతమవుతున్న తెలంగాణ ప్రజలకు మరో ప్రమాదం పొంచి ఉంది. రానున్న నాలుగు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా వడగండ్ల వానలు పడతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. ఆదిలాబాద్ కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, ములుగు, వరంగంల్ జిల్లాల్లో వడగండ్ల వానలు ప్రభావం ఉంటుందని తెలిపింది. శుక్ర శనివారాల్లో ఉరుములు మెరుపులు,ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. గురువారం ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో వర్షాలు మెల్లగా ప్రారంభమయ్యాయి. కొన్నిచోట్ల పిడుగులు పడ్డాయి. మార్చి 22 నుంచి వర్షాలు ఉరుములతో కూడిన తుపాను వర్షాలు కురుస్తాయి. వచ్చే 2-4గంటల్లో నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్‌లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే ఛాన్స్ ఉంది. ఈదురు గాలులు బలంగా వీస్తాయి. మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆసిఫాబాద్, జగిత్యాల, సిరిసిల్లలో రాత్రిపూట తుఫానులు ప్రభావం ఉంటుంది. గురువారం రాత్రి తెలంగాణలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో తేలికపాటి

-4 లో

# అహంకారం తప్ప..! అభిమానం లేదు..

**బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కోరం కనకయ్య..**



-2 లో

- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే కలెక్టర్ అద్వైత్‌కుమార్..
- ఏజెన్సీ ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివృద్ధి పరుస్తున్నారు..
- మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటన..
- ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో రూ.15 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు..

# డిసెంబర్ నాటికి టార్గెట్ కంప్లీట్ చేస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ బడ్జెట్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం (మార్చి 20) ఆయన నల్లగొండలో మీడియాతో మాట్లాడుతూ.. అందరికీ ప్రతిఫలాలు అందించే విధంగా బడ్జెట్ ఉందని అన్నారు. బడ్జెట్లో ఇరిగేషన్ పెద్దపీటవేయగా.. అందులో నల్గొండ జిల్లా ముందుందన్నారు. నల్గొండ జిల్లాలో ఈ రబీలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగడంతో ధాన్యం దిగుబడి పెరిగిందని తెలిపారు. రైతులకు

-4 లో

# బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వారే కాదు.. వీడియోలో కనిపించిన వారిపైనా కేసులు




**హైదరాబాద్ పెన్ పవర్:**బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఆర్టిస్ట్ లు విష్ణుప్రియ, రీతూ చౌదరి మొదలైన వారు పోలీసుల ఎదుట హాజరైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఉన్న మిగతా వారందరినీ విచారణ జరిపేందుకు రంగం సిద్ధం చేశారు పోలీసులు. తాజాగా బెట్టింగ్ యాప్స్, గ్యాంబ్లింగ్ అంశాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ కేసులకు సంబంధించిన వివరాలను చెబుతూనే తీవ్రమై హెచ్చరికలు చేశారు. తెలంగాణలో బెట్టింగ్ , గ్యాంబ్లింగ్ బ్యాన్ ఉందని, బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసేవారిపై కేసులు తప్పవని హెచ్చరించారు సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ శిఖా గోయల్. బెట్టింగ్ యాప్స్ కి ప్రచారం చేస్తున్న వాళ్ల గురించి

-4 లో

## ఎందుకు నాపై కోపం.. రుణమాఫీ చేసినందుకా..
# ఫ్రీ బస్ అమలు చేస్తున్నందుకా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం (మార్చి 20) హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు

-4 లో



- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే కలెక్టర్ అద్వైత్‌కుమార్..
- ఏజెన్సీ ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివృద్ధి పరుస్తున్నారు..
- మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటన..
- ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో రూ.15 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు..



# అహంకారం తప్ప..! అభిమానం లేదు..

## బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కోరం కనకయ్య..







**మహబూబాబాద్, పెన్ పవర్, మార్చి 20:** బీఆర్ఎస్ నాయకులకు అహంకారం తప్ప... పేద ప్రజల పట్ల ఎలాంటి అభిమానం లేదని మంత్రి సీతక్క మండిపడ్డారు.. గురువారం మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌లతో కలిసి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు..ఏజెన్సి నియోజకవర్గాన్ని కచ్చితంగా అభివృద్ధి చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి ముందంజలో ఉన్నారని మంత్రి సీతక్క కొనియాడారు.. కాంగ్రెస్ అంటేనే, సంక్షేమం, అభివృద్ధి ప్రజల అవసరాలు తీర్చడం కోసమని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కూడా భోగస్ బోనస్ అనే బీఆర్ఎస్ నాయకులు ఏ పథకం ఇచ్చిన హేళనగా మాట్లాడుతున్నారని తెలిపారు.. వాళ్లకి అహంకారం తప్ప పేద ప్రజల పట్ల ఎలాంటి అభిమానం లేదని మంత్రి సీతక్క మండిపడ్డారు.. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని లక్ష్మినరసింహ పురం, కోడిపుంజుల తండా,మొట్ల తిమ్మాపురం, కోటగడ్డ, కొత్తగూడెం మండలం గాంధీ నగర్ గ్రామాలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించే అంతర్గత రోడ్లు, బ్రిడ్జిలు, పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.. అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయించమని అన్నారు.. ప్రజలకు ఉచితంగా కరెంట్, దేశమంతా రూ.1200 కు గ్యాస్ ఇస్తే..! కాంగ్రెస్ ప్రభుత్వం 500 కే ఇస్తుందన్నారు. వెనుకబడ్డ ఏజెన్సి ఇల్లందు నియోజకవర్గాన్ని కచ్చితంగా అభివృద్ధి చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి ముందంజలో ఉన్నారని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ నుంచి కూడా పెద్ద ఎత్తున నిధులు ఇచ్చినట్లు తెలిపారు.. రాబోయే కాలంలో కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో బయ్యారం పిఏసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముసలయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు..







తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి బాణాసంచా కాల్చారు.. పరిసర నివాసులకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.. బైరి ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో, బీసీలకు గుర్తింపుతో పాటు అభివృద్ధి మొదలైందని సంతోషం వ్యక్తం చేశారు.. బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ అభివృద్ధిని ఓర్వలేక బురద జల్లుతున్నారని విమర్శించారు.. పదేళ్ళుగా అభివృద్ధిని పక్కనపెట్టి, కుట్రలు, కుతంత్రాలతో పరిపాలన కొనసాగించి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవేందర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఏ.గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, జయభేరి గోపాల్ రెడ్డి, షేక్ ఇబ్రహీం, ఏ కృష్ణ, అశోక్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, రాము గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఖదీర్, నవీన్ ముదిరాజ్, వెంకటరెడ్డి, నరేందర్ గౌడ్, లక్ష్మీపతి రాజు, రాములు, బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు... పెన్ పవర్ న్యూస్, కొంపల్లి, మార్చి 20:

# ముఖ్యమంత్రి-ఉప ముఖ్యమంత్రి..
# చిత్రపటానికి పాలాభిషేకం..

**మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం.. ఎస్సీ వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చిన సందర్భంగా..**
**దుండిగల్ మున్సిపల్ ఎస్సీసెల్ అధ్యక్షుడు చింతకింది సురేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం..**





**దుండిగల్, పెన్ పవర్, మార్చి 20:** ఎస్సీ వర్గీకరణ కోసం దశాబ్దాలుగా సుదీర్ఘ పోరాటం సాగించి, ఎన్నో నిరసనలు, ధర్నాలు, ఆమరణ నిరాహారదీక్షలు, చేపట్టిన మందకృష్ణ మాదిగ..! ఎస్సీల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలా భిషేకం చేశారు.. దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది సురేశ్ అధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయాన్ని వరించడంపై పలువురు కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.. పాలాభిషేకం అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కర్రోల్ల సదానందం, దుండిగల్ మున్సిపాలిటీ ఓబిసి సెల్ అధ్యక్షులు కుమార్ యాదవ్, అర్కల విజయ్ గౌడ్, పరశురాం గౌడ్, రాహుల్, ధర్మారెడ్డి, చెవిటి శ్రీనివాస్, దుండిగల్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# ఎమ్మార్పీఎస్ నాయకుల
# సంబరాలు..

**తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం..**



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, మార్చి 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఆమోదించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మున్సిపల్ సర్కిల్ అంబేద్కర్ ప్రాంగణం వద్ద, ఎమ్మార్పీఎస్ నాయకులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.. అమరవీరులకు పూలమాలలు వేసి వారి ప్రాణ త్యాగాలు వృధా కాలేవని కొనియాడారు.. సుదీర్ఘ 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తన జీవితాన్ని ధారాదత్తం చేశారని కొనియాడారు.. ఈ ఉద్యమంలో ఎందరో అమరులయ్యారని వారికి ఈ రిజర్వేషన్లు అంకితం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, జిల్లా మాదిగ మహిళా సమాఖ్య నడిమి దొడ్డి సలోమి, సీనియర్ నాయకులు మట్టా నర్సింలు, కె.కురుమయ్య ముంగియ, విజయ్ కుమార్, బి కురుమయ్య అరుణ వాణి తదితరులు పాల్గొన్నారు..

## ఎందుకు నాపై కోపం.. రుణమాఫీ చేసినందుకా..

## ఫ్రీ బస్ అమలు చేస్తున్నందుకా..?

- మొదటి పేజి తరువాయి

నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్?కు వస్తున్నార న్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వారే కాదు.. వీడియోలో కనిపించిన వారిపైనా కేసులు

- మొదటి పేజి తరువాయి

ఆరా తీస్తున్నట్లు చెప్పారు. బెట్టింగ్ ఆడిన వారి వివరాలను సేకరిస్తున్నామని అన్నారు. యాప్స్ ప్రమోట్ చేసిన వారే కాకుండా.. యాప్ లలో ప్రచారంలో కనిపిస్తున్న వాళ్ల పైనా కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణలో 2022 నుంచి మొత్తం 797 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పంజాగుట్ట, సైబరాబాద్ పరిధిలో కలిపి 33 మందిపై కేసులు నమోదయ్యాయని అన్నారు. బెట్టింగ్ యాప్‌ల్లో సొమ్ము పోగొట్టుకుంటే తిరిగి చేతికి రావడం అసాధ్యమని ఈ సందర్భంగా తెలిపారు. బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న దేశాలను బ్యాన్ చేయాలని సూచించినట్లు శిఖాగోయల్ తెలిపారు.

## డిసెంబర్ నాటికి టార్గెట్ కంప్లీట్ చేస్తాం

- మొదటి పేజి తరువాయి

ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు.

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు బడ్జెట్లో రెండింతలు నిధులు పెంచారని సంతోషం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ వెల్లంలలో నీళ్లు నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని.. కాలువలు, ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు గాను రూ.37 కోట్ల రూపాయలను విడుదల చేశామని చెప్పారు. డిసెంబర్ నాటికి లక్ష ఎకరాలకు నీరివ్వాలన్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఎస్ఎల్?బీసీ టన్నెల్ ప్రమాదంలో 8 మంది చనిపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యలో భాగంగా రూ.11 వేల కోట్ల రూపాయలతో 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలు ఒక్కొక్కటి రూ.200 కోట్లతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలకు 6 నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పారు. ఆర్ అండ్ బీ బడ్జెట్లో భాగంగా రూ.5900 కోట్లతో 12,000 కిలోమీటర్ల రోడ్లకు వచ్చేనెల 2న టెండర్లు పిలువనున్నామని తెలిపారు. నూతన హైకోర్టు భవనం, రూ.2700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం జరుగుతుందన్నారు.

# తెలంగాణలో మూడ్రోజులు వడగండ్ల వానలు..

- మొదటి పేజి తరువాయి

నుంచి మోస్తరు వర్షాలుపడే అవకాశం ఉంది. తెలంగాణలోని సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి,ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నలోని ఏకాంత ప్రాంతాల్లో మెరుపులతో కూడిన తుఫాను ప్రభావం ఉంటుంది. శుక్రవారం (మార్చి 21) తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాలు, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గంటకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్ల వాన కురిసే అవకాశం ఉంది. నిర్మల్, నిజామాబాద్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు గంటలకు 30నుంచి -40 కి.మీ.వేగంలో వీచే అవకాశం ఉందని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. శుక్రవారం తెలంగాణలోని కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్లలోని కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. గంటకు 40నుంచి 50 కి.మీ వేగంలో ఈదురుగాలు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

తెలంగాణలోని మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెంలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30నుంచి -40 కి.మీ.వేగంతో ఈదురు గాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## వాళ్లకు టీటీడీ ఉంటే.. మనకు వైటీడీ ఉంది.. ప్రతీసారి అడుక్కోవడం ఏంటి..? సీఎం రేవంత్ సంచలన కామెంట్స్

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమల దర్శనం గురించి గత కొంత కాలంగా తెలంగాణ ప్రజాప్రతినిధులు చేస్తున్న వ్యాఖ్యలపై సంచలన కామెంట్స్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాంబాద్ రవీంద్ర భారతిలో 'కొలువుల పండుగ' కార్యక్రమానికి హాజరైన సీఎం.. పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ పోస్టులకు ఎంపికైన 922 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ దర్శనం గురించి సంచలన వ్యఖ్యాలు చేశారు. తిరుమల దేవస్థానం దర్శనం గురించి ఏపీ ప్రభుత్వాన్ని, టీటీడీ అధికారులను ప్రతీసారి అడుక్కోవడం ఏంటని ప్రశ్నించారు. "వాళ్లకు టీటీడీ ఉంటే మనకు వైటీడీ (యాదగిరిగుట్ట దేవస్థానం) లేదా. ఎందుకు ప్రతీసారి బతిమాలుకోవడం. భద్రాచలంలో రాముడు లేడా.. మనకు శివుడి ఆలయాలు ఏమైనా తక్కువ ఉన్నాయా..?" అంటూ ప్రశ్నించారు. టీటీడీ వెళ్లి బతిమాలుకునే బదులు



తెలంగాణలో ఉన్న ఈ ఆలయాలకు వెళ్లొచ్చని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణ ప్రజా ప్రతినిధులకు తిరుమలలో సరైన గౌరవం ఇవ్వడం లేదని చాలా కాలంగా తెలంగాణ నేతలు విమర్శిస్తున్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యే సిఫారసు లెటర్ ఇచ్చినప్పటికీ టీటీడీ అధికారులు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యేలు, ఎంపీలు పలుమార్లు విమర్శించారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో మాట్లాడాల్సిందిగా సీఎం రేవంత్ కు నేతల నుంచి విజ్ఞప్తులు అందాయి. దీనిపై తాజాగా సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## పట్టణ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట శ్రీకారం

**హైదరాబాద్ పెన్ పవర్:**మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు చందపల్లిలో టియూఎఫ్ ఐడీసి ప్యాకేజి నెంబర్ - 7 ద్వారా రూ. 35,60,000 నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభోత్సవం చేసుకున్న రోడ్డు పనులు గత వర్షాకాలంలో 15వ వార్డు ప్రజలు, స్కూల్ పిల్లలు, హాస్పిటల్ వెళ్లే వారు నడవాలంటే నడవలేని పరిస్థితి ఉండేదని తెలిపారు. త్వరలోనే సమస్య తీరనుందని పేర్కొన్నారు. కాగా ఈ నిధుల ద్వారా 500 మీటర్ల సిసి రోడ్డును ప్రారంభించుకోవడనీ జరిగిందని, అలాగే చందపల్లి నుండి తుర్కలమందికుంట వరకు ఇటీవలే బిటి రోడ్ పూర్తి చేసుకోగా దానికి లింక్ అయిన 500 మీటర్ల సీసీ రోడ్, బిటి రోడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. చంద పల్లిలో దాదాపు మంచినీటి సరఫరా 90% పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 10% సరఫరా ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే పూర్తిగా మరమ్మతులు చేసి వేసవి కాలంలో మంచినీటి సరఫరా ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నా రు. పెద్దపల్లి పట్టణంలో దాదాపుగా 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నార. ఇప్పటివరకు 10 కోట్ల రూపాయలతో మురికి కాలువలు, సీసీ రోడ్లు పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని, ఇంకా 20 కోట్ల రూపాయల పనులు పురోగతిలో ఉన్నాయని అవి కాకుండా 15 కోట్ల రూపాయల పనులను అంచనా వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ ఉన్నటువంటి పనులను అన్ని వార్డుల్లో పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , వ్యవసాయ మార్కెట్ చైర్మన్

ఈర్ల స్వరూప, తాజా మాజీ కౌన్సిలర్ నేతెట్ల స్వరూప కొమురయ్య, వెంకటేష్, శ్రీనివాస్, నూగిల్ల మల్లయ్య, సంపత్, శ్రీను, శంకరయ్య , ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మాజీ కౌన్సిలర్లు,వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత ఖరీదైన కుక్క..ధర రూ.50కోట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచంలో అత్యంత ఖరీదైన కుక్క..అరుదైన వోల్ఫ్ డాగ్..అమెరికాలో పుట్టి పెరిగి ఇండియాకు కొనుగోలు చేయబడిన అరుదైన డాగ్ బ్రీడ్. తోడేలు, కాకేషియన్ షెపర్డ్ ల సంకరజాతి అయిన ఈ ప్రత్యేకమైన కుక్క పేరు కాడాబాంబ్ ఒకామి. దీనిని బెంగళూరుకు చెందిన ఓ కుక్కల ప్రేమికుడు కొనుగోలు చేసి వార్తల్లో నిలిచాడు. దీని ధర గురించి తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. బెంగళూరుకు చెందిన ఎస్ .సతీష్ అనే కుక్కల పెంపకందారుడు కాడాబాంబ్ ఒకామిని అమెరికానుంచి ఓ బ్రోకర్ ద్వారా కొనుగోలు చేశాడు. సతీష్ ఇతర దేశాలకు చెందిన కుక్కల సేకరణలో మంచి గుర్తింపు పొందాడు. దాదాపు 151 పైగా విభిన్న జాతులకు చెందిన కుక్కలను సేకరించాడు సతీష్. సేకరించిన విలువైన పెంపుడు కుక్కలను హై-ప్రొఫైల్ ఈవెంట్లలో ప్రదర్శిస్తూ బాగా సంపాదిస్తున్నాడు. ఇక అత్యంత ఖరీదైన, అరుదైన కుక్క కాడాబాంబ్ ఒకామి గురించి చెప్పాలంటే.. దీని వయస్సు 8నెలలు.75 కిలోల బరువు, 30అంగుళాల పొడవు. తోడేలులా కనిపించే చాలా అరుదైన కుక్క జాతి. ప్రపంచంలో ఇంతకు ముందు ఎక్కడా ఇలాంటి కుక్క అమ్మబడలేదని దీని ఓనర్ సతీష్ చెబుతున్నాడు. ఒకామి..దాని మాతృ జాతులలో ఒకటైన కాకేసియన్ షెపర్డ్ నుంచి వచ్చిన బలం, తెలివితేటలు, రక్షణాత్మక ప్రవృత్తికి ప్రసిద్ధి చెందింది. కాకేసియన్ షెపర్డ్ జార్జియా, అర్మేనియా, అజర్‌బైజాన్, రష్యాలోని కొన్ని ప్రాంతాల వంటి చల్లని ప్రాంతాల్లో ఉంటాయి. ఈ కుక్కలను తరచుగా తోడేళ్ళ, దొంగలనుంచి పశువులను రక్షించడానికి ఉపయోగిస్తారు.

ఇక ఇంత ఖర్చుపెట్టి కొనుగోలు చేసిన ఈ కుక్కతో సతీష్ ఏం చేస్తాడని అందరికి ఓ సందేహం కలిగి ఉండొచ్చు. ఈ కుక్కను ప్రదర్శిస్తూ బోలెడంత సంపాదిస్తున్నాడు. కర్ణాటక అంతటా ఈవెంట్లు, సినిమా ప్రీమియర్‌లతో ప్రదర్శిస్తున్నాడు. ఈ కుక్కను ఒకసారి చూడాలన్నా, సెల్ఫీ దిగాలన్నా భారీ మొత్తం వసూలు చేస్తున్నాడు. 30 నిమిషాల ప్రదర్శనకు 2.45 లక్షలు , ఐదు గంటలకు 10లక్షలు వసూలు చేస్తున్నాడు. సతీష్ సేకరణలో మరో అరుదైన కుక్క జాతి కూడా ఉంది. చైనా నుంచి వచ్చిన ఎరుపు ,తెలుపు ఎలుగుబంటి జాతి అయిన క్వీన్లింగ్ పాండాను పోలి ఉండే అరుదైన చౌ చౌ కూడా ఉంది. గతేడాది ఈ కుక్కను రూ.28 కోట్లు) పెట్టి కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఏదీ ఏమైనా సతీష్ సంపాదన చూస్తే కుక్కల బిజినెస్ మూడు పువ్వులు ఆరు కాయల్లా వర్ధిల్లుతోందనడంలో సందేహం లేదు. లేకపోతే కోట్లు పెట్టి కొనుగోలు చేస్తాడా అని అంటున్నారు ఈ వార్త తెలిసినవారంతా.

## ఆరు గ్యారంటీలు గోవిందా

# అటకెక్కిన రుణమాఫీ



**హైదరాబాద్ పెన్ పవర్:**సూర్యాపేట జిల్లా బిఆరెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇది అరుదైన సందర్భం, ఒక ఉత్కృష్టమైన సందర్భం. ఎన్టీఆర్ తరవాత తెలుగు గడ్డపై రెండొవ పార్టీ బిఆరెస్ పార్టీ. భూమికి మూడు పీట్లు లేనోడు కూడా అసెంబ్లీ లో ఎగిరెగిరి మాట్లాడుతుండు. 2001 లో కెసిఆర్ పార్టీ పెట్టాలనుకున్నప్పుడు జాతీయ పార్టీలు, రాజకీయ ఉద్దండులు చాలా మంది ఉన్నారని అన్నారు.

చరిత్ర చెరిపేయలేని నిజం బిఆరెస్,ఇప్పుడు మనమనుభవిస్తున్న తెలంగాణ.బిఆరెస్ కోరుతున్న అధికారం మనకోసం కాదు తెలంగాణ చారిత్రక అవసరం కోసం.ఉమ్మడి నల్గొండ జిల్లాలో బిఆరెస్ కు ఎదురు దెబ్బ తగిలింది.. కానీ పీనిక్స్ పక్షి లాగా పైగెగిరి మళ్ళీ మీకు కాల రాత్రులు చూపిస్తాం.రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు పంపుతూ కమిషన్ లకోసం మాత్రమే పని చేస్తుండు.బిఆరెస్ ఓటమికి కారణం అసూయ, ద్వేషం, ఆశ పని చేసినయి అంటున్నారు..ఏతుల వెంకట్ రెడ్డి, కోతల ఉత్తమ్ కుమార్ రెడ్డి లు ఎప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు.కెసిఆర్ అహంకారి అని దుష్ప్రచారం చేశిండ్రు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ అద్భుతమైన బడ్జెట్ అంటుండు.ఆరు గ్యారంటీలు గోవిందా అనే పరిస్థితి దాపరించింది.రుణ మాపి అటకెక్కింది,49500 కోట్లు మాపీ చేయాల్సి ఉంటే 26500 కోట్లు చేస్తామన్నారు..చివరికి నలభై సార్లు ఢిల్లీకి పోయి 20 వేల కోట్లు మాత్రమే రుణమాపీ చేశాం అన్నారు.కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించిన ఘనత కెసిఆర్ ది..ఆరు పీట్ల పొడుగున్న ఉత్తమ్ ఇలాకా లో చుక్క నీళ్లు లేవు.ఎస్ ఎల్ బి సి వద్ద కోమటిరెడ్డి నీళ్లు వాటర్ కలిసినయ్ అంటుండు..బిఆరెస్ కు పోయింది అధికారం మాత్రమే! పోరాట పటిమ కాదు.కాంగ్రెస్ పాలన చూస్తేనే బిఆరెస్ పాలన ఏందో ప్రజలకు అర్థం అయ్యింది.బట్టి,ఉత్తమ్ లను అడుగుతున్న నీళ్ళేందుకు రావడం లేదో ప్రజలకు చెప్పాలి.ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. టెయిల్ ఎండ్ గ్రామాలకు నీళ్లు ఇవ్వలేక పోయిన సన్నాసులు కొంగ్రెసొళ్ళని అన్నారు. రిజర్వాయర్ లలో నీటిని కూడా వాడుకోలేకపోయారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు తెలంగాణ గొంతు నొక్కుతున్నాయి.బండి సంజయ్, కిషన్ రెడ్డి రేవంత్ పై ఈగ కూడా వాలకుంట కాపాడుతున్నారు.పాద యాత్ర ద్వారా ఏప్రిల్ 27 నుండి కధం తొక్కుదాం..అసెంబ్లీ లో ప్రభుత్వం ను జగదీష్ రెడ్డి నిలదీస్తే స్పీకర్ ను అవమానించాడని సస్పెండ్ చేశారు.జగదీష్ రెడ్డి అసెంబ్లీ లో ఉంటే ఇప్పుడు మిమ్ములను కలుసుకునే అవకాశం ఉండేది కాదు.గాంధీ భవన్ లా సభ నడుపుతున్నావా అన్న మజ్లీస్ ను ఎదురుకునే దమ్ము లేదా. కౌరవ సభలో పాండవుల వలె అసెంబ్లీ లో కొట్లాడేది బిఆరెస్ మాత్రమే. వరంగల్ రజతోత్సవ సభకు భారీగా బిఆరెస్ శ్రేణులు తరలి రావాలి. కష్ట కాలం లో పార్టీ కి అండగా ఉన్న వారికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## శంషాబాద్లోని ఈకేపీఎం కన్వెన్షన్ హాల్లో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న ఈకేపీఎం కన్వెన్షన్ హాల్లో అగ్నిప్రమాదం. జరిగింది. మంటల ధాటికి పొగలు ఆకాశాన్ని అంటాయి. స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసారు.

## బీదత్వం పోవాలంటే సమసమాజ నిర్మాణం కావాలి

**అట్టగుడు వర్గాల అభివృద్ధికి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.**

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కేఎల్ఆర్**

**హైదరాబాద్ పెన్ పవర్:**సమసమాజ నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు, రాజీవ్ యువ వికాసం మూడు కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోనున్నాయని కిచ్చెన్న అన్నారు.ఒతుక్కుగూడ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... అణగారిన వర్గాలను అన్ని రంగాల్లో రాణించేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు ఎస్సీ వర్గీకరణ, బీసీ 42శాతం రిజర్వేషన్ల బిల్లులకు చట్టబద్ధత కల్పించారని కొనియాడారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాల్లో ఒక్క అగ్రవర్ణాలే కాకుండా అన్ని వర్గాలు రాణించేలా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పుతున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం తరపున సీఎం రేవంత్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపిన కేఎల్ఆర్... బీసీలకు రాజకీయాల్లోనూ 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన ఈ రెండు బిల్లులు... కేంద్రం ఆమోదించాలని కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు

## వీధి వ్యాపారులకు ప్రత్యేక స్థలం మిర్యాలగూడ ఎమ్మెల్యే చొరవ

**మిర్యాలగూడ పెన్ పవర్:**మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ కింద వృధాగా ఉన్న స్థలాన్ని వీధి వ్యాపారులకు కేటాయించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ , డి.ఎస్.పి రాజశేఖర్ రాజు లతో కలిసి అయన స్థల పరిశీలన చేసారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవు. హౌసింగ్ బోర్డ్ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్ రోడ్లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగినందువలన వీధి వ్యాపారులతోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పదం లేదని అన్నారు.

తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యన్న ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించాం. కొన్ని ఖానాలలో డీసీఎంలు, బొలెరోలు, జెసిబి లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం మిర్యాలగూడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలని కోరుతున్నాం . ప్రతి అంశాన్ని రాద్ధాంతం చేయడమే పనిగా ప్రతిపక్షాలు ఉండటం శోచనీయం . విపరీతంగా పెరిగిన పట్టణ ప్రజల సౌకర్యం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని తాను అసెంబ్లీలో ప్రస్తావించగా, దానిని తప్పుడు ప్రచారం చేయటం ప్రతిపక్ష పార్టీల విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి కోసం తమ అనుభవంతో ఎలాంటి సలహాలు ఇచ్చిన పాటించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## మార్చి 22న 'ఎర్త్ అవర్' పాటించండి: గవర్నర్ అబ్దుల్ నజీర్

**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ఎర్త్ అవర్ గ్లోబల్ ఉద్యమంలో భాగంగా, మార్చి 22వ తేదీ శనివారం రాత్రి 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు ఒక గంట పాటు అన్ని అనవసరమైన లైట్లను స్వచ్ఛందంగా ఆపివేసి 'ఎర్త్ అవర్' పాటించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ యొక్క ఎర్త్ అవర్ ప్రచారం ప్రపంచవ్యాప్తంగా ఒక గంట పాటు అనవసరమైన లైట్లను స్వచ్ఛందంగా ఆపివేయడం ద్వారా వాతావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలను ఏకం చేస్తూ, భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రపంచాన్ని అందించడంలో సహాయపడుతుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.

## ఆవేర్ గ్లోబల్ ఆసుపత్రిలో టీబీ అవగాహన వారోత్సవం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎల్ బి నగర్ లోని గ్లీనీగల్స్ అవేర్ గ్లోబల్ ఆసుపత్రిలో టీబీ వ్యాధి అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ప్రపంచంలో సంవత్సరానికి కోటి పైగా ప్రజలు టీబీ వ్యాధిపై అవగాహన లేకపోవడం వలన వ్యాధి బారిన పడి మృతి చెందుతున్నారని, రెండు వారాల పాటు దగ్గు, ఉబ్బరం, ఆకలి కాకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే డాక్టర్ను సంప్రదించి సరైన పరీక్షలు చేయించుకోవాలి. ఆరు నెలలు ట్రీట్మెంట్ తీసుకుంటే నయమవుతుందని సూచించారు వైద్యులు. ,ముందస్తుగానే టీబీ వ్యాధి నివారణ చర్యలతో ప్రాణాపాయం ఉండదని తెలిపారు గ్లీనీగల్స్ అవేర్ గ్లోబల్ ఆసుపత్రి వైద్యులు...

## పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్ పెన్ పవర్:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉద్రిక్తత నెలకొంది. అసలైన లబ్ధిదారులు కాకుండా ఇతరులు వచ్చి తమ ఇండ్లలో ఉంటున్నారని ఇంటి పట్టాలున్న లబ్దిదారలు ఆగ్రహం వ్యక్తం చేసారు. అయితే డబుల్ బెడ్ రూంలో ఉండేవారు గతంలో 60 గజాల స్థలం పట్టాలు ప్రభుత్వం సుమారు 400 మంది కి ఇచ్చిందని బేస్ మెట్ నిర్మాణాలు కూలగొట్టి , మీకు డబల్ బెడ్ రూములు ఇస్తామని డబల్ బెడ్ రూమ్ లు నిర్మించారని అప్పటి రాజకీయ నాయకులు మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణ.. తోపులాట, ఇరువర్గాలకు స్వల్ప గాయాలు అయ్యాయి. అడ్డుకున్న పోలీసులు ఇరువర్గాలని చదరగొట్టారు..

## అనర్హుల రేషన్ కార్డులు రద్దు చేయండి...

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని చాలా రాష్ట్రాల్లో రేషన్ కార్డులు దుర్వినియోగం అవుతున్నాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పేదలు అనుభవించాల్సిన ఫలాలు ధనికులు అనుభవిస్తున్నారని అసహనం వ్యక్తం చేసింది. వెంటనే అనర్హుల రేషన్ కార్డులను రద్దు చేయాలని జస్టిస్ సూర్యకాంత్,ఎన్. కోటీశ్వర్ సింగ్లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. దేశంలో దాదాపు 80 శాతం మంది నిరుపేదలు ఉన్నారని వారందరికీ ఆహార భద్రత ఎంతో అవసరమని పేర్కొంది.

# విద్యార్థులే కేంద్రంగా విద్యా బోధన జరగాలి

హైదరాబాద్ పెన్ పవర్:
కోహెడ మండలకేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. 50 లక్షల రూపాయలతో శనిగరం, కోహెడ, అంతక్కపేట జెడ్పి హై స్కూల్ లలో ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు సహకరించిన టిఎస్ ఐజీ డైరెక్టర్ అర్చన సురేష్, సేల్స్ ఫోర్సెస్ సంస్థ ప్రతినిధి కిరణ్మై, నిర్మాన్ ఎన్జీఓ ప్రతినిధి మధురీ కనకాల లకు ధన్యవాదములు. విజ్ఞానాన్ని అందించడంలో వార్త పత్రికలు ముందుంటాయని ప్రతిరోజూ ఒక తెలుగు లేదా ఇంగ్లిష్ వార్త పతికాను ప్రతిరోజూ కనీసం 15 నిముషాలు చదువాలని, మీరు చెప్పదలుచుకున్నది ఏ భాషలోనైనా కాన్ఫిడెన్స్ గా చెప్పాలని, మీరు చెప్పే దానిని బట్టి మీ వ్యక్తిత్వాన్ని అంచనా వేస్తారని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎక్కువగా స్టేజ్ మీద మాట్లాడించాలని, విద్యార్థులతో స్టేజ్ మీద





మాట్లాడిస్తే వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, విద్యార్థులు కేంద్రంగా విద్య బోధన జరుగాలని ఉపాధ్యాయులకు సూచించారు.

నేడు ప్రారంభమవుతున్న 10 వ తరగతి పరీక్షల పరీక్షలలో అందరు పాసై 10 జీపి సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు.

తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మా జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందించడంతో సహకారం కోరడంతో సేల్స్ ఫోర్సెస్ మరియు నిర్మాన్ ఎన్జీఓ ల సహకారంతో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, కోహెడ తహసీల్దార్ సురేఖ, ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రామస్వామి, ఎంఈఓ పద్మయ్య, పాఠశాల హెచ్ఎం, నిర్మాన్, సేల్స్ ఫోర్సెస్ ఆర్గనైజేషన్స్ ప్రతినిధులు కిరణ్మై, మాధురి, పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ కి అండగా ఉంటాం..

## ఇక్కడి సమస్యలు పరిష్కారం చేస్తాం..

**సికింద్రాబాద్ పెన్ పవర్:**
కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రత్యేక అభివృద్ధి నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకు స్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేశ్,కలెక్టర్ అనుదీప్ దురశెట్టి , కంటోన్మెంట్ జాయింట్ సీఈవో పల్లవి, ఇతర అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కంటోన్మెంట్ లో 9.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసుకుంటున్నాం. పనులు ప్రారంభించాలి. పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ హాల్స్ ,తాగునీటి సమస్య ,జీహెచ్ఎంసి లోకి తీసుకోవడం. ఇతర సమస్యలు శాసన సభ వేదికగా ముఖ్యమంత్రి దగ్గర ఇతర మంత్రుల దగ్గర ఎమ్మెల్యే గణేష్ చర్చిస్తారు. నియోజవర్గ సమస్యలు పట్టించుకున్నప్పుడే మన పనికి సార్థకత ఉంటుందని అన్నారు. ఆ పనిలో ఎమ్మెల్యే గణేష్ ముందుంటారు. నియోజకవర్గ సమస్యలు ఎప్పటికీ కప్పుడు పరిష్కారం తీసుకుంటు న్నారు. హైదరాబాద్ మున్సిపాల్టీ ,మెట్రో వాటర్ వర్క్స్ నుండి ఎన్ని కవాలన్న వాటర్ ఇవ్వడానికి రెడీ గా ఉన్నాం. ఇది కంటోన్మెంట్ లో ఉండడం వల్ల స్టోరేజ్ కి తక్కువగా అవకాశం ఉంది. మెట్రో వాటర్ వర్క్స్ ,కంటోన్మెంట్ అధికారులు కలిసి సమస్య పరిష్కారం చేద్దామని అన్నారు. ఎమ్మెల్యే గణేష్ అడిగిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి తరుపున 5 కోట్లు మంజూరు




చేస్తున్నం. తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు. 9.40 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జూన్ లోపు కంప్లీట్ చేయాలి. నేను చాలా సంవత్సరాలు కంటోన్మెంట్ లో ఉండేది..మా పిల్లలు ఇక్కడే చదువుకున్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఈ నియోజకవర్గం లో 3500 ఇళ్లు మంజూరు చేశాం. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అప్లికేషన్ లు పెట్టుకోండని అన్నారు.

ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సన్న వడ్ల కు 500 బోనస్ ,500 గ్యాస్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం. రేపటి నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. 358 కేంద్రాలు హైదారాబాద్ జిల్లాల్లో ఉన్నాయి. ఇది జీవితంలో కీలకం.. తల్లిదండ్రులు సీరియల్ లు బంద్ చేయండి. ఎక్కడైనా పదవ తరగతి మార్కుల కీలకం. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం పక్షాన శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అందరూ పరీక్షలు బాగా రాయాలి.. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. మీ ఉజ్వల భవిష్యత్ కి ఇదే ప్రారంభం. డ్రింకింగ్ వాటర్ లైటింగ్ ఏ ఇబ్బందీ రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. కంటోన్మెంట్ కి అండగా ఉంటాం.. వారి సమస్యలు పరిష్కారం చేస్తాం. ప్రభుత్వం ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టింది. బడ్జెట్ లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది. బడ్జెట్ పై ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితమని అన్నారు.

# కాపురం చేయాలంటే 5 వేలా : భర్త

**కట్నం కోసం వేధిస్తున్నాడని ఫిర్యాదు : భార్య**

**హైదరాబాద్:పెన్ పవర్:**
కుటుంబంలో వచ్చే వివాదాల కారణంగా ఏర్పడే కలహాలు భార్యభర్తల మధ్య పరిష్కరించలేనంత సమస్యలను సృష్టిస్తూ ఉంటాయి. ఈ క్రమంలో భార్యలు వేధిస్తున్నారని ఫిర్యాదు చేసేవారు పెరిగిపోయారు. చట్టాలు కూడా మహిళలకు అనుకూలంగా ఉండటంతో మగవాళ్లకు సానుభూతి ఎక్కువగా వస్తోంది. ఇటీవల బెంగళూరులో అతుల్ సుభాష్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న తర్వాత ఈ అంశంపై ఇంకా ఎక్కువ ప్రచారం జరుగుతోంది. తాజాగా బెంగళూరుకు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఒకరు తన భార్యపై సంచలన ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రోజుకు రూ.5000 ఇస్తేనే కాపురం చేస్తానని, లేదంటే చనిపోతానని తన భార్య వేధిస్తుందని పోలీసులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఫిర్యాదు చేశారు. బెంగళూరు వయ్యాలికావల్ పీఎస్ పరిధిలో శ్రీకాంత్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి యువతితో 2022లో పెళ్లైంది.. శ్రీకాంత్‌కు వర్క్ ఫ్రమ్ హోమ్ ఉండడంతో ఇంటి నుండే పని చేస్తున్నాడు. అయితే ఆ యువతి కాపురం చేయాలంటే రోజు రూ.5000 ఇవ్వాలని, లేదంటే రూ.45 లక్షలు ఇచ్చి విడాకులు తీసుకోవాలని నిత్యం వేధిస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. జూమ్ ద్వారా విధులకు హాజరయ్యే సమయంలో మధ్యలో వచ్చి డ్యాన్సులు చేస్తూ అకారణంగా తిడుతుందని.. ఏమైనా అంటే చనిపోతానని బెదిరిస్తుందని శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 60 ఏళ్ల వయసులో పిల్లలను దత్తత తీసుకోవచ్చని చెబుతూ ఆమె పిల్లలను కనడానికి నిరాకరించిందని పోలీసులకు చెప్పాడు. శ్రీకాంత్ ఫిర్యాదు దేశవ్యాప్తంగా వైరల్ అయింది. అయితే ఈ అంశంపై అతని భార్య కూడా స్పందించింది. అసలు శ్రీకాంత్ కట్నం కోసం వేధిస్తూండటంతో ఇప్పటికే కేసు కూడా పెట్టానని రివర్స్ లో తనపై ఆరోపణలు చేసి పరువు తీయాలనుకుంటున్నాడని ఆమె అంటోంది. ఇంటిని నడపడానికి లేదా విడాకులు తీసుకోవడానికి తన భర్త నుండి డబ్బు డిమాండ్ చేయలేదని స్పష్టం చేసింది. తన తండ్రి తమ వివాహానికి రూ.40 లక్షలు ఖర్చు చేశాడని, ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని మాత్రమే తాము కోరుతున్నామని స్పష్టం చేసింది. తన భర్త తనను శారీరకంగా వేధిస్తున్నాడని శ్రీకాంత్ భార్య బిందు ఆరోపించింది. తన భర్త ఇంట్లో ప్రతి క్షణం రికార్డ్ చేసేవాడని, అతనికి అనుమానం ఎక్కువ అని తెలిపింది. వేధింపులకు సంబంధించిన ఆడియో మరియు వీడియో ఆధారాలు తన వద్ద ఉన్నాయని, వాటిని పోలీసులకు అందజేస్తానని ఆమె ప్రకటించారు. భార్యభర్తల మధ్య వివాదాలు ఇటీవలి కాలంలో జాతీయ స్థాయి సమస్యలుగా మారుతున్నాయి. కొంత మంది తీవ్ర వేధింపులు తట్టుకోలేక బలవంతంగా ప్రాణాలు తీసుకుంటూండటంతో ఇవి వైరల్ అవుతున్నాయి. ఎవరు నిజాలు చెబుతున్నారో.. ఎవరు అవాస్తవాలు చెబుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉంటోంది. సాధారణంగా కుటుంబ విషయాల్లో ఎక్కువగా మహిళకు గృహహింసకు గురవుతూ ఉంటారు కాబట్టి .. వారికే ఎక్కువ మద్దతు లభిస్తోంది. కానీ పురుషులకు కూడా ఇటీవలి కాలంలో మద్దతు లభిస్తోంది.

# బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో కొనసాగుతున్న దర్యాప్తు

## బెట్టింగ్ యాప్స్కు ప్రచారం చేసిన 11 మందికి పోలీసుల నోటీసులు



**హైదరాబాద్:పెన్ పవర్:** బెట్టింగ్ యాప్స్కు ప్రచారం చేసిన 11 మంది యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్లకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావడానికి కొందరు యూట్యూబర్లు సమయం కోరారు. ఇకపై యాప్స్కు ప్రచారం చేయబోమని మరికొందరు పోస్టులు పెట్టారు. మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. ఇంకా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

పోలీసుల విచారణకు హాజరైన నటి విష్ణుప్రియ,
బెట్టింగ్ యాప్స్ ప్రచారం వ్యవహారానికి సంబంధించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తాజాగా ఈ వ్యవహారంలో పోలీసుల విచారణకు నటి విష్ణుప్రియ పంజాగుట్ట పీఎస్లో హాజరయ్యారు. కాగా విచారణకు హాజరు కావాలని ఆమెకు ఇప్పటికే పోలీసులు నోటీసులు జారీ చేశారు.

# చికెన్, మటన్ లలో కల్తీ...

**హైదరాబాద్, మార్చి 20, పెన్ పవర్:** ఆదివారం వచ్చిందంటే చాలు చాలా మందికి ముక్కలేనిదే ముద్ద దిగదు. మాంసాహారులకు ఇష్టమైన చికెన్, మటన్, చేపలు వీటిలో ఏదో ఒకటి ఆ రోజు ఇంట్లో ఉడకాల్సిందే. ఆదివారం వచ్చిందంటే మాంసం ప్రియులు ఉదయం నుంచే ఆ దుకాణాలు ముందు బారులుదీరుతుంటారు. కొన్ని చోట్ల అయితే పొడవాటి క్యూలు దర్శనం ఇస్తుంటాయి. ఇటీవల బర్డ్ ఫ్లూ భయం ఎక్కువగా ఉండడంతో చాలా మంది చికెన్ కు బదులు మేక మాంసం కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొందరు వ్యాపారులు కనీస ప్రమాణాలు పాటించకుండానే మాంసం విక్రయిస్తున్నారు. అసలు ఆ జీవాలు సురక్షితమేనా.. పోనీ కోసిన మటన్ అన్నా ఫ్రెష్ దేనా అన్నది వినియోగదారులు ఓ సారి పరిశీలించాలి.మాంసాహారులకు ఇష్టమైన చికెన్, మటన్లను కల్తీ చేస్తూ కొంతమంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇలాంటి వారి షాపులపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ నిబంధనలు పాటించని షాపులను అధికారులు సీజ్ చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లైసెన్స్ లేకుండా మాంసం దుకాణాలు నిర్వహిస్తున్న వాటిని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల బృందం కొన్ని చోట్లు భారీ ఎత్తున మాంసాన్ని పట్టుకుని సీజ్ చేశారు.బర్డ్‌ఫ్లూ భయం పెరిగిపోవడంతో ప్రజలు జీవాలు, చేపల మీద ఆసక్తి చూపిస్తున్నారు. అదే అదునుగా కొందరు రూల్స్ అతిక్రమించి విక్రయాలు చేస్తున్నారు. కిలోకు ఏకంగా ధర రూ.100-200 పెంచేశారు. ఎక్కడో కోసి నగరానికి తీసుకొచ్చి దుకాణాల్లో విక్రయిస్తున్నారు.అసలు అవి బతికి ఉన్నాయా.. లేక చనిపోయిన వాటిని తెచ్చి అమ్ముతున్నారా అన్న విషయం కూడా గోప్యమే.హైదరాబాద్ మంగళహాట్ చిస్తీ చమాన్ లో ఓ మేక మాంసం దుకాణం పై సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, జీహెచ్ఎంసీ సర్కిల్ 14 ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి మహమ్మద్ అఫ్రోజ్ (40)అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద పాయ, తలకాయ, బ్రెయిన్, కిడ్నీ, మేక గొర్రె లివర్ సుమారు 12 టన్నుల బీఫ్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ. 8లక్షల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అఫ్రోజ్ చెడిపోయిన మేక గొర్రెల మాంసాన్ని చిస్తీ చమాన్ లోని దుకాణం లో ఫ్రిజ్ లో నిల్వ చేసి తక్కువ ధరకే హోటళ్లు, శుభకార్యాలకు సప్లై చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# జనసైనికులకు దొరికిపోయిన ప్రకాష్ రాజ్, శ్యామల

**హైదరాబాద్, మార్చి 20పెన్ పవర్:**
తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ప్రముఖుల మెడకు బెట్టింగ్ యాప్ కేసు బలంగా చుట్టుకుంటోంది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ నుంచి మొదలైన కేసు ఇప్పుడు సినిమా సెలబ్రిటీల వరకు వచ్చింది. హైదరాబాద్ మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పాతిక మంది సెలబ్రిటీల మీద తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే... ఆ 25 మందిలో జన సైనికుల టార్గెట్ మాత్రం ఇద్దరే.

**ప్రకాష్ రాజ్... వైసీపీ శ్యామల...**


**ఇద్దరినీ ప్రశ్నిస్తున్న జన సైనికులు!**

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమాల్లో నటించిన, ఆయనతో సంబంధం ఉన్న పలువురు తారలు బెట్టింగ్ యాప్ కేసులో ఉన్నారు.'అత్తారింటికి దారేది' సినిమాలో బాపు బొమ్మగా అలరించిన ప్రణీతా సుభాష్, 'భీమ్లా నాయక్' సినిమాలో డానియల్ శేఖర్ పాత్రలో నటించిన రానా దగ్గుబాటితో పాటు 'వకీల్ సాబ్'లో ఒక క్యారెక్టర్ చేసిన అనన్యా నాగళ్ల, ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా సెట్స్ మీద ఉన్న 'హరి హర వీరమల్లు' సినిమాలోని హీరోయిన్ నిధి అగర్వాల్ మీద తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే... పవర్ స్టార్ అభిమానులు, జన సైనికుల టార్గెట్ మాత్రం ఇద్దరే. ఒకరు... విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్, మరొకరు... ఒకప్పటి యాంకర్, ప్రస్తుత వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల 'బద్రి' నుంచి మొదలు పెడితే 'వకీల్ సాబ్' వరకు పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పలు



సినిమాలలో ప్రకాష్ రాజ్ ప్రధాన పాత్రలు పోషించారు. సినిమాల పరంగా వాళ్ళిద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. అయితే రాజకీయ పరంగా పవన్ కళ్యాణ్ వైఖరిని సోషల్ మీడియా వేదికగా ప్రకాష్ రాజ్ పదే పదే ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇటీవల జనసేన ఆవిర్భావ దినోత్సవంలో పవన్ స్పీచ్ మీద కూడా విమర్శలు గుప్పించారు. హిందీ భాష మీద పవన్ మాట మార్చారని ఆయన ట్వీట్ చేశారు. దాంతో జన సైనికులకు ఆయన వ్యతిరేకిగా మారారు. తన అభిమాన కథానాయకుడు, తమ పార్టీ అధినేతను విమర్శిస్తున్న వ్యక్తిని సోషల్ మీడియా వేదికగా విమర్శించడం మొదలు పెట్టారు.టీవీ షోలతో పాటు సినిమా వేడుకలకు యాంకరింగ్ చేసినప్పుడు, సినిమాలలో నటించినప్పుడు పవన్ కళ్యాణ్ మీద ప్రశంసల వర్షం కురిపించిన శ్యామల... వైసీపీ కండువా కప్పిన తర్వాత విమర్శల జడివానతో విరుచుకు పడుతున్నారు. అందుకే ప్రకాష్ రాజ్, శ్యామలను జన సైనికులు టార్గెట్ చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడం ద్వారా ప్రజలకు ప్రకాష్ రాజ్, శ్యామల ఏం సేవ చేశారని ప్రశ్నిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వ్యక్తులు నీతులు చెప్పడం సరి కాదని హితవు పలుకుతున్నారు. జనసేన తిరుపతి నాయకుడు కిరణ్ రాయల్ అయితే మరో అడుగు ముందుకు వేసి శ్యామలను వైసీపీ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కేసు నుంచి ఎలా బయట పడాలని మిగతా సెలబ్రిటీలు ఆలోచిస్తుంటే... ప్రకాష్ రాజ్, శ్యామలకు మాత్రం ఈ విమర్శలను తిప్పి కొట్టాల్సిన అవసరం కూడా ఏర్పడుతుంది. దీన్ని వాళ్ళిద్దరూ ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# ఆధ్యాత్మికం: వ్యాసుడు ఇక్కడే పురాణాలు రాశాడు.. ఎక్కడో కాదు.. తెలంగాణలోనే..




**హైదరాబాద్:పెన్ పవర్:**మహాభారతాన్ని రాసిన వ్యాస భగవానుడు నిర్మించిన క్షేత్రం బాసర. ఇది ఎన్నో వింతలు, విశేషాలకు నిలయం. దేశంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా వ్యాసపురి విరాజిల్లుతోంది. అక్షరాభ్యాసం కోసం బాసరకు వచ్చిన భక్తులు.. ఆలయం చుట్టూ ఐదు కిలోమీటర్లలో ఉన్న విశేషాలను కూడా చూడాలనుకుంటారు. అపూర్వ శిలా కట్టడాలు, గుహలు అబ్బురపరిచే రాతి మండపాలు.. ఇలా ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. . .వ్యాస మహర్షి తపస్సుచేయడానికి ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెప్తున్నాయి. ఆయన బ్రహ్మాండ పురాణాన్ని రచిస్తున్నప్పుడు.. అందులో ప్రకృతి ఖండంలోని 'శక్తి'ని వర్ణించాల్సి వచ్చింది. 'శక్తి'ని వర్ణించాలంటే ఆయనకు ఉన్న శక్తి సరిపోలేదు. అందుకే మరింత తపశ్శక్తితో పాటు, ప్రశాంత వాతావరణం అవసరమని భావించాడు. అలాంటి వాతావరణం కోసం అన్ని ప్రాంతాలూ తిరుగుతూ... చివరకు బాసరకు వచ్చారు. గోదావరి నాభిస్థానం (నాందేడ్ నుంచి బ్రహ్మేశ్వరం వరకు ఉన్న ప్రాంతం)లోని తీరంలో ధ్యానముద్రలో ఉన్న వ్యాసునికి 'శక్తిరూపం' నీడలా కనిపించి వెంటనే మాయమైందట. .దీంతో ఆ రూపం ఎవరిదా? అని దివ్యదృష్టితో చూడగా జ్ఞానసరస్వతి అమ్మవారు కనిపించారట. అయితే.. పూర్తి రూపం ఎందుకు కనిపించలేదని అమ్మవారిని అడగ్గా.. అప్పుడు అమ్మ ఋషితో... ప్రతిరోజూ ధ్యానంచేసి, గోదావరి నుంచి పిడికెడు ఇసుక తీసుకొచ్చి ఒకచోట వేయాలని, ఆ ఇసుకతో తన పూర్తి రూపం తయారవుతుందని చెప్పారట. దాంతో వ్యాసుడు గోదావరి తీరానికి కొంతదూరంలో ఉన్న కుమారచర పర్వతంలోని ఒక గుహలో తపస్సు మొదలుపెట్టాడు. అమ్మవారు చెప్పినట్టు ఇసుక తీసుకొచ్చి ప్రస్తుతం బాసరలో ఉన్న కోనేరు ఎదురుగా వేశాడు. ఇలా కొన్నేళ్లు గడిచిన తర్వాత అమ్మవారి రూపం కనిపించింది. ఆ రూపమే జ్ఞాన సరస్వతీ అమ్మవారిగా విరాజిల్లుతోంది. అందుకే బాసరను జ్ఞానానికి పుట్టినిల్లుగా చెప్తుంటారు.

కాశ్మీర్ తోపాటు ఇతర ప్రాంతాల్లో సరస్వతీ ఆలయాలు ఉన్నప్పటికీ.. జ్ఞానసరస్వతీ ఆలయం మాత్రం బాసరలో మాత్రమే ఉందని...దేశంలో మరెక్కడాలేదని చెప్తుంటారు. కుమారచర పర్వతం ఇప్పుడున్న ఆలయంలోని గుట్ట పైభాగంలో ఉంది. బాసరకు వచ్చిన భక్తులు చాలామంది దానిపై ఉన్న వ్యాసముని గుహను కూడా దర్శించుకుంటారు.

**పాప హరేశ్వర ఆలయం**

ఇది బాసర గ్రామంలో ఉంది. కొండ ప్రాంతంలో ఉన్న ఈ శివాలయం సరస్వతి ఆలయానికి రెండు కిలో మీటర్ల దూరంలో ఉంది. పూర్తిగా రాతి మండపంతో ఉండే ఈ ఆలయం బాసర చరిత్రకు చిహ్నంగా మిగిలిపోయింది. దీన్ని చోళులు కట్టించినట్లు పురాణాలు చెప్తున్నాయి. ఆలయంలోని రాతి మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇక్కడి శిలలపై ఉన్న శాసనాలు ఏ భాషలో రాశారు. లిపి ఏంటో... ఇప్పటికీ తెలియలేదు. గతంలో ఈ ఆలయంలో భూగర్భ గుహలు ఉన్నట్లు చరిత్ర చెప్తుంది. ఆ గుహల నుంచి బాసరలో ఉన్న దత్తాత్రేయ ఆలయంలోకి, జ్ఞాన సరస్వతి ఆలయంలోకి మార్గాలు ఉండేవి. ఈ భూగర్భగుహలు ప్రస్తుతానికి మూత పడిపోయాయి. వీటిని అప్పట్లో రాజులు ఉపయోగించే వాళ్లు.


**మక్కాజీ పటేల్**

అప్పట్లో ప్రతి పుణ్యక్షేత్రానికి ఓ వీరుడు కాపలాగా ఉండేవాడని పెద్దలు చెప్తుంటారు. అలా... బాసర ఆలయానికి కూడా మక్కాజీ పటేల్ సంరక్షకునిగా ఉండేవాడు. నిజాం హయాంలో రజాకార్లు సరస్వతీ ఆలయంపై దాడి చేయడానికి సిద్ధమయ్యారు. అప్పుడు బాసర దగ్గరలోని రేణుకాపూర్ (ఇప్పుడు బాసరలో కలిసిపోయింది) గ్రామ పట్వారీగా ఉన్న మక్కాజీ పటేల్ రజాకార్ల దాడిని ముందుగానే పసిగట్టి ప్రజలను, యువకులను తయారు చేశాడు. దాడికి వచ్చిన రజాకార్లను ఎదిరించి పోరాడాడు. అందుకే ఆయన వీరగాథలను మర్చిపోకుండా ఆలయంలో శిలపై తన ప్రతిమను చెక్కించారు గ్రామ పెద్దలు. మక్కాజీ పటేల్ విగ్రహానికి కూడా ఇప్పటికీ పూజలు చేస్తున్నారు..

**సీతమ్మ నగల గని వేదవతి శిల**

సీతమ్మ వనవాసంలో ఉన్నప్పుడు గోదావరి నది తీరాన ఉన్న వేదశిలలో తన నగలను భద్రపరిచినట్లు చెప్తుంటారు. అది ఇప్పుడు బాసర ఆలయానికి కిలోమీటర్ దూరంలో ఉన్న బాసర గ్రామ బస్టాండ్ ఎదురుగా ఉంది. ఈ శిలను తడితే ఒక్కో వైపు ఒక్కో శబ్దం వస్తుంది. చిన్న బండతో కొడితే బిందెను కొట్టినట్టు శబ్దం వస్తుంది. చాలామంది భక్తులు వేదవతి శిలను కూడా దర్శించుకుంటారు

# నిమిషానికి 90 వేల రూపాయలా విష్ణుప్రియా: బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ ఛార్జ్ అంట..!




**హైదరాబాద్:పెన్ పవర్:**బెట్టింగ్ యాప్స ప్రమోషన్ ఛార్జీలు ఎలా ఉన్నాయో ఊహకు అందటం లేదు.. ఎందర్ని ముంచితే.. ఎందరి జీవితాలను నాశనం చేస్తే ఇన్ని ఇన్ని లక్షలు ఇస్తాయి బెట్టింగ్ యాప్స కంపెనీలు.. కేవలం సోషల్ మీడియాలో ఇన్ ఫ్లుయెన్సర్, యాంకర్ అయిన విష్ణుప్రియనే.. నిమిషం వీడియోకు దాదాపు లక్ష రూపాయలు ఛార్జ్ చేస్తుందంట. ఇలా 15 వీడియోలను ప్రమోట్ చేసినట్లు పంజాగుట్ట పోలీసుల విచారణలో ఆమె వెల్లడించింది. హైదరాబాద్: బెట్టింగ్ యాప్స?ను ప్రమోట్ చేసి చిక్కుల్లో పడిన యాంకర్ విష్ణుప్రియ పోలీసుల విచారణలో కీలక విషయాలను వెల్లడించింది. పంజాగుట్ట పీఎస్?లో విచారణకు హాజరైన విష్ణుప్రియ స్టేట్?మెంట్?ను పోలీసులు రికార్డ్ చేశారు. 15 బెట్టింగ్ యాప్స్కు ప్రమోషన్ చేసినట్లు విష్ణుప్రియ పోలీసులకు వెల్లడించింది. ఒక్కో వీడియోకు రూ.90 వేలు వచ్చినట్టు పోలీసులకు ఇచ్చిన స్టేట్మెంట్?లో విష్ణుప్రియ తెలిపింది. ఈ లెక్కన 15 బెట్టింగ్ యాప్స ప్రమోట్ చేసిన విష్ణుప్రియ లక్షల్లో సంపాదించింది. ఈ కేసులో విష్ణు ప్రియ విచారణ పూర్తయింది. విష్ణు ప్రియ మొబైల్?ను పంజాగుట్ట పోలీసులు సీజ్ చేశారు. మూడు గంటల పాటు విష్ణుప్రియను పోలీసులు విచారించారు. యూట్యూబర్స్, సోషల్ మీడియా ఇన్?ఫ్లుయెన్సర్స్ యువతను ఉద్ధరించకపోయినా పర్లేదు గానీ ఇలా యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెట్టింగ్ యాప్స?ను ప్రమోట్ చేసి డబ్బులు దండుకోవడంపై నెటిజన్లు మండిపడ్డారు. బెట్టింగ్ యాప్స కు ప్రమోషన్ చేసి లక్షల్లో కోట్లల్లో దండుకున్నారు సెలబ్రిటీలు. ఎంత చెట్టుకు అంతగాలి అన్నట్లు.. స్టార్ డమ్ ను బట్టి లక్షల నుంచి కోట్లల్లో సాగింది ఈ వ్యవహారం. సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ విష్ణుప్రియనే నిమిషానికి.. ఒక్కో వీడియోకు 90 వేల రూపాయలు వసూలు చేసిందంటే.. ఇక హీరోలు, హీరోయిన్స్ ఎంతెంత వసూలు చేసి ఉంటారు.. బెట్టింగ్ యాప్స నుంచి ఎంతెంత తీసుకుని ఉంటారు అనేది ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చనీయాంశం అయ్యింది. విజయ్ దేవరకొండ, రాణా, ప్రకాష్ రాజ్, నిధి అగర్వాల్, మంచు లక్ష్మి లాంటి సార్లు.. పాపులర్ ఫిగర్స్ కోట్లలో రెమ్యునరేషన్ వసూలు చేసి ఉండొచ్చు అన్న ప్రచారం జోరుగా సాగుతుంది.

తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స?పై నిషేధం ఉందన్న సంగతి తెలిసిందే. చట్టం చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి బెట్టింగ్స్ యాప్స వల్ల ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే వెయ్యి మంది ఆత్మహత్య చేసుకుంటే.. వేల కుటుంబాలు సర్వనాశనం అయ్యాయి. అలాంటి బెట్టింగ్స్ యాప్స?కు ప్రచారం చేసిన సినీ హీరో, హీరోయిన్స్, నటులు మాత్రం కోట్లకు కోట్లు సంపాదించుకున్నారు.. ఇదేనా న్యాయం.. ఇదేనా ధర్మం.. ఇదేనా సామాజిక బాధ్యత అంటూ ఇప్పుడు వాళ్ల తీరును దుమ్మెత్తిపోస్తున్నారు జనం. తీగ లాగితే డొంక కదిలినట్లుగా ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న క్యారెక్టర్ ఆర్టిస్టుల నుంచి పెద్ద పెద్ద నటులు, హీరోల వరకు కేసులు చేస్తున్నారు పోలీసులు. చూడాలి మరి ఇంకెంత మంది సెలబ్రిటీలో బయటికొస్తారో.